# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.18.02.2018.**

## <u>పని చేస్తున్న ఇంట్లోనే దొంగతనానికి పాల్పడిన నిందితురాలి అరెస్ట్</u>

***ఆమె వద్దనుండి సుమారు రూ. 3 లక్షల 50 వేలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

ది.18.02.2018వ తేది విజయవాడ, రామలింగేశ్వర నగర్, శివగంగా భవాని రోడ్డు సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక ఆడమనిషిని గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితురాలు ఇళ్ళలో పనిచేస్తూ తను పనిచేస్తున్న ఇంట్లోనే నగదును దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆమెను అరెస్ట్ చేసి ఆమెవద్ద రూ.3 లక్షల 50 వేలు చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... విజయవాడ, పటమట, రామలింగేశ్వర నగర్‌కు చెందిన కొప్పరాతి నాగమణి (40) ఇళ్ళలో పనిచేస్తుంది తనకు ఇద్దరి కుమార్తెల వివాహానికి తను సంపాదించిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో పటమట, పరుచూరి వారి వీధిలో తను పని చేస్తున్న ఇంట్లో ది.10.02.2018వ తేది పనికి వెళ్ళి ఇంటిలో తడిగుడ్డ వేస్తూ ఉండగా బెడ్‌రూమ్ కబ్ బోర్డు బల్లపై బులుగు పాలిథీన్ కవర్‌లో డబ్బులు కలిగిన కవరు ఉండటం గమనించి దానిని దొంగిలించి ఎవరికీ అనుమానం రాకుండా చీర కొంగులో దాచి ఉంచి పనిముగించుకుని అక్కడ నుండి వెళ్ళిపోయినది. తరువాత యథావిధిగా మరుసటి రోజు పనికి వెళ్ళగా ఇంటి ఓనరమ్మ డబ్బులు పోయినట్లు నాగమణిని అడుగగా నాకు తెలియదని చెప్పడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు నిందితురాలిని గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.18.02.18న విజయవాడ, రామలింగేశ్వర నగర్, శివగంగా భవాని రోడ్డు సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న కొప్పరాతి నాగమణిని(40) గుర్తించి అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి **రూ.3 లక్షల 50 వేలు విలువగల చోరీ సొత్తును** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--